COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేదీ : 17 మార్చి, 2017.

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : ఉత్తరాంధ్ర, రాయలసీమ వెనకబాటు – అభివృద్ధి గురించి అసెంబ్లీలో ప్రత్యేక చర్చ చేపట్టాలని కోరుతూ.....**

ఉత్తరాంధ్ర, రాయలసీమ వెనుకబడిన ప్రాంతం గురించి శ్రీకృష్ణ కమిటీ రిపోర్టు గణాంకాలతో సహా వివరించింది. విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, స్థూల ఉత్పత్తి, సాగునీటి లభ్యత, మాతా శిశుమరణాలు వంటి అనేక రంగాల్లో మానవాభివృద్ధి సూచికలలో ఈ వెనుకబాటు వ్యక్తమవుతుంది.

రాష్ట్ర విభజన చట్టంలో సెక్షన్ 46లో ఉత్తరాంధ్ర, రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజి ఇస్తామని, షెడ్యూల్ 13లో ఐ.ఐ.ఎం., పెట్రో యూనివర్సిటీ, గిరిజన యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామని, ఉత్తరాంధ్రకు ప్రత్యేక రైల్వేజోన్, మెట్రోరైల్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే రాయలసీమకు కడప ఉక్కు, అనంతపురం కేంద్రీయ విశ్వ విద్యాలయం మరికొన్ని విద్యా సంస్థలు హామీ ఇచ్చారు. రాయలసీమ తీవ్ర కరువుకు గురౌతున్నా సహాయక చర్యలు లేవు. అయితే గత రెండు సంవత్సరాలలో జిల్లాకు కేవలం జిల్లాకు రూ.50 కోట్లు చొప్పున 7జిల్లాలకు రెండు సంవత్సరాల్లో రూ.700 కోట్లు ఇచ్చారు. మూడవ సంవత్సరం అదికూడా కేటాయించలేదు. కేటాయించిన సొమ్ము కూడా అభివృద్ధికి కాకుండా ప్రభుత్వ రోజువారీ ఖర్చులైన బిల్డింగ్ రిపేర్లు, కంప్యూటర్లు/ ప్రింటర్లు కొనుగోలు వంటి వాటికి ఖర్చు చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఊసేలేదు. అలాగే రాయలసీమ హంద్రీనివా, గాలేరునగరి ప్రాజెక్టు ఒక్క సంవత్సరంలో పూర్తి చేస్తామని వాగ్దానం చేశారు. మూడేళ్ళు అయినా నిర్మాణం నత్తనడకన సాగుతుంది.

ఉత్తరాంధ్రలో ఐఐఎం, పెట్రో యూనివర్సిటీలకు నిధులు నామమాత్రంగానే కేటాయించారు. గిరిజన యూనివర్సిటీకి ఇంకా స్థలాన్ని కూడా కేటాయించలేదు. ఉత్తరాంధ్ర వెనుకబాటు ప్రధానంగా విద్యాంగంలో కొట్టొచ్చినట్లు కనబడుతున్న నేపథ్యంలో విద్యా సంస్థలను నిర్లక్ష్యం చేయడం సహించరానిది. ఉత్తరాంధ్ర కేంద్రమైన విశాఖలోని వైద్య కేంద్రం విమ్స్‌కు ఒక్కపైసా కూడా కేటాయించలేదు.

విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటుకు నేటికీ మోక్షం కలగలేదు. పైగా సాంకేతిక కారణాలు చూపుతూ కేంద్ర మంత్రులు మాట్లాడడం ప్రజలలో ఆగ్రహానికి కారణం అవుతుంది. విశాఖ మెట్రోరైలు నిర్మాణం కోసం పరిశీలన, రిపోర్టులు వచ్చినా ఇంకా ప్రాజెక్టు శంకుస్థాపన సైతం జరగలేదు.

ఈ విధంగా విభజన చట్టంలో ఉత్తరాంధ్ర, రాయలసీమ అభివృద్ధికి ఇచ్చిన హామీలు అమలు కాకుండా శాచివేత చేయడం ఏరకంగానూ సమర్థనీయం కాదు. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో ఈ విషయాలపై చర్చ జరిపి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేదానికి అసెంబ్లీలో చర్చ జరగాలని కోరుతున్నాం. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతోనే మనకి ఇచ్చిన హామీలు అమలు జరుగుతాయి. అసెంబ్లీలో చర్చ ప్రజల అభీష్టం మేరకు జరపాలని కోరుతున్నాం.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి